నెల్లుట్లలో పట్టపగలు చోరీ..

లింగాలఘనపురం, డిసెంబర్ 9 : మండలంలోని నెల్లుట్లలో ఓ ఇంట్లో చోరీ జరిగింది. రఘునాథపల్లి ఎస్సై, లింగాలఘనపురం ఇన్‌చార్జి రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం .. నెల్లుట్లకు చెందిన ఆకుల సాగరిక శనివారం పొరిగింటికి వెళ్లింది. ఇదే సమయంలో మోత్కూర్‌కు చెందిన వల్లపు ఉపేందర్ ఇంట్లోకి ప్రవేశించి బీరువాలోని రెండు గ్రాముల బంగారు చెవి కమ్మలు, ఐదు తులాల వెండి పట్టీలు చోరీ చేశాడు. ఇంతలో ఇంటికి వచ్చిన సాగరిక చోరీ విషయం తెలుసుకుని కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి ఉపేందర్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

మెడనొప్పి వేధిస్తుందా..

★మెడనొప్పి తీవ్రంగా ఉండి, మెడ ఎటు కదిలించిన వంగినా మెడనొప్పి తీవ్రంగా వేధిస్తుంటే సంప్ర: డా.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214.
NTW-323102

CHANGE OF NAME

★I, **KONDAKURI NAVEEN KUMAR** (Old Name), R/o. H.No. 22-7-92/1/G3, Gouthami Nagar, Warangal Mandal, Warangal Dist.- 506002, T.S., India have Changed my name to **KANDUKURI NAVEEN KUMAR, S/o. KANDUKURI CHANDRAIAH** (New Name), For all future purposes.
NTW-16833

REAL ESTATE

వ్యవసాయ భూమి అమ్మబడును

★రెండు ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. Near: వంగపల్లి క్రాస్ రోడ్, గ్రామం: లక్ష్మిపూర్, పరకాల-హుజురాబాద్ హైవే, మం. కమలాపూర్, జిల్లా: హనుమకొండ. సెల్: 8121374317.
NTW-00

కుడా లే-అవుట్ ప్లాట్లు అమ్మకం

★GWMC పరిధి ధర్మారం, నర్సంపేట్ రోడ్ న్యూ వెంచర్ 20 ఎ. బుకింగ్ మొదలైంది. మా పాత వెంచర్లో రీసేలింగ్ ప్లాట్లు కలవు. వరంగల్ కీర్తి నగర్, ఆరేపల్లి, చింతగట్టు, ఓగ్లాపూర్, ఘన్‌పూర్ (స్టే), O/o. సుబేదారి, HNK. T.స్వామి. సెల్: 9618331226.
NTW-5805

కమర్షియల్ బిల్డింగ్ లీజు/ రెంటు

★హన్మకొండ-కంఠంగార్కు వెళ్లే మేన్‌రోడ్డుకు, చింతగట్టు R.T.O & O.R.R. కు దగ్గర 33x110 (3600 Sft.) ఓపెన్ కమర్షియల్ బిల్డింగ్ షోరూంలకు (2&4) Any కమర్షియల్ (గ్లాస్‌మార్ట్స్, పైపుల్స్, రెస్టారెంట్స్, హాస్పిటల్స్‌కు అనుకూలం) గలదు. Lease/ Rent కు ఇవ్వబడును. Cont. 9866324417.
NTW-321477

WANTED

★ప్రముఖ ప్రైవేట్ సంస్థలో పని చేయుటకు స్త్రీలు (టెలికాలర్స్), పురుషులు, రికవరి బాయ్స్, జౌట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేయుటకు ANM, GNM లు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: 9030538473, 9963415295.
NTW-322874

★వంట మనిషి లేడీస్ హాస్టల్‌లో పని చేయుటకు కావలెను. రాంనగర్, హన్మకొండ. సంప్రదించండి సెల్: 9440804437, 8522050428.
NTW-00

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

'మహాలక్ష్మి'ప్రారంభోత్సవంలో కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్న మహిళలు, థర్డ్‌జెండర్స్‌కు జీరో టికెట్ అందజేస్తున్న జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

జనగామ చౌరస్తా, డిసెంబర్ 9 : ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అన్నారు. శనివారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మహాలక్ష్మి' పథకాన్ని కలెక్టర్ సంబంధిత ఆర్టీసీ అధికారులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న పలువురు మహిళలు, బాలికలు, థర్డ్ జెండర్స్‌కు శివలింగయ్య చేతుల మీదుగా 'జీరో' టికెట్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసుల్లో మహిళలు, బాలికలు, థర్డ్‌జెండర్స్ ఉచితంగా ప్రయాణం చేయొచ్చని తెలిపారు. దీనికిగాను ప్రయాణ సమయంలో మహిళలకు సంబంధిత బస్ కండక్టర్లు జీరో టికెట్ ఇస్తారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నడిచే సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లో కూడా మహిళలు ఉచితంగా ప్రయాణం చేయొచ్చని తెలిపారు. అంతకు ముందు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ పథకం వ్యయం రూ.10 లక్షల వరకు పెంపు పథకాన్ని సంబంధిత వైద్యాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య ప్రారంభించారు. రాష్ట్రంలోని అన్ని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో అర్హులైన వారు ఉచితంగా వైద్య సేవలు పొందే సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, జిల్లా వైద్యాధికారి డాక్టర్ చేపూరి ప్రశాంత్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్‌రావు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనురాధ, డాక్టర్ పీ సుగుణాకర్‌రాజు, డాక్టర్ కరుణాకర్‌రాజు, ఆర్టీసీ డీఎం వీ జ్యోత్స్న, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

'పాగాల'కు జడ్పీలో ఘన నివాళి

సంపత్‌రెడ్డి సేవలను కొనియాడిన ప్రజాప్రతినిధులు, అధికారులు

జనగామ చౌరస్తా, డిసెంబర్ 9 : జనగామ జిల్లా పరిషత్ కార్యాలయం (జడ్పీ)లో దివంగత జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి సంతాపసభను శనివారం నిర్వహించారు. పాగాల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ గిరి బోయిన భాగ్యలక్ష్మి, సీఈవో అనిల్‌కుమార్ మాట్లాడుతూ సంపత్‌రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం పాగాల సంపత్‌రెడ్డి స్వస్థలం రాజవరంలో కుటుంబ సభ్యులను ఆమె కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో పలువురు జడ్పీటీసీలు, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

రాజవరంలో సంపత్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జడ్పీ వైస్‌చైర్మన్ భాగ్యలక్ష్మి

పాగాల సంపత్‌రెడ్డికి జడ్పీటీసీ నివాళి..

జఫర్‌గఢ్ : జడ్పీలో జరిగిన పాగాల సంపత్‌రెడ్డి సంతాపసభలో జఫర్‌గఢ్ జడ్పీటీసీ ఇల్లందుల బేబీ పాల్గొన్నా రు. సంపత్‌రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జడ్పీ చైర్మన్‌గా, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా సంపత్‌రెడ్డి సేవలను ఆమె గుర్తు చేసుకున్నారు. సంపత్‌రెడ్డి స్వగ్రామం చిల్పూరు మండలం రాజవరంలో ఆయన సేవలకు, ఉద్యమ స్ఫూర్తికి గుర్తుగా జిల్లాలోని జడ్పీటీసీల ఆధ్వర్యంలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు బేబీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఇల్లందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంపత్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి సీఈవో అనిల్‌కుమార్, జడ్పీటీసీలు, వివిధ శాఖల అధికారులు

'పాగాల' కుటుంబానికి పరామర్శ

చిల్పూరు/బచ్చన్నపేట, డిసెంబర్ 9 : జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి భార్య సుజాతారెడ్డిని, కుమార్తె సంజనారెడ్డిని వారి స్వగ్రామమైన రాజవరంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ భాగ్యలక్ష్మి, జనగామ జడ్పీటీసీ నిమ్మతి దీపికమహేందర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. సంపత్‌రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సంపత్‌రెడ్డి లాంటి గొప్ప నాయకుడిని కోల్పోవడం పార్టీకి, కుటుంబానికి, తీరని లోటని వారు అన్నారు. సంపత్‌రెడ్డి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

జీడికల్‌లో ఘనంగా రాములోరి బ్రహ్మోత్సవాలు

లింగాలఘనపురం, డిసెంబర్ 9 : ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరో భద్రాద్రిగా పేరు గాంచిన జీడికల్‌లోని సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. శనివారం నిర్వహించిన పండిత సన్మానంతో జాతర ముగిసింది. గత నెల 26న లక్ష్మీపూజతో ప్రారంభమైన జీడికల్ రాములోరి జాతర శనివారం ముగిసింది. సీతారామచంద్రస్వామికి ఉదయం 9 గంటలకు అష్టోత్తర శత ఘటాభిషేకం, మధ్యాహ్నం 12 గంటలకు పండితోపాన్యాసం, మహాదాశీర్వచనం, ఉత్సవ సమాప్తి కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఈవో శేషుభారతి, వంశపారంపర్య ఆస్థాన పూజారులు గట్టు రంగాచార్యులు, గట్టు శ్రీనివాసాచార్యులు, పూజారులు భార్గవాచార్యులు, మురళీకృష్ణమాచార్యులు, రాఘవాచార్యులు, ఆచార్య వర్చిష్, బుచ్చయ్య శర్మ, సిబ్బంది కేకే రాములు, భరత్‌కుమార్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రదక్షణ చేస్తున్న పూజారులు

నేడు జిల్లా సాహిత్య చరిత్ర గ్రంథావిష్కరణ

పాలకుర్తి, డిసెంబర్ 9 : డాక్టర్ లింగంపల్లి రామచంద్ర రచించిన జనగామ జిల్లా సాహిత్య చరిత్ర గ్రంథాన్ని ఈనెల 10వ తేదీన పాలకుర్తి మండల కేంద్రంలోని పాల్కురికి సోమనాథ స్మృతివనంలో ఆవిష్కరిస్తారని సోమనాథ కళాపీఠం అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ శనివారం తెలిపారు. ఈ గ్రంథావిష్కరణకు తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రథమ అధ్యక్షుడు డాక్టర్ నందిని సిద్ధారెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఆర్‌వీ శ్రీనివాస్‌రావు దంపతులు గ్రంథాన్ని అంకితం పొందనున్నారని ఆయన తెలిపారు. సాహిత్య అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కళాపీఠం కార్యదర్శి ఇమ్మడి దామోదర్, సభ్యులు పాల్గొన్నారు.

మేకను పోలిన గొర్రెపిల్ల జననం

దేవరుప్పుల మండలం గొల్లపల్లిలో వింత

దేవరుప్పుల, డిసెంబర్ 9 : మండలంలోని గొల్లపల్లికి చెందిన గొర్రెల కాపరి కోనేటి పెద సోమయ్య మందలో ఓ గొర్రె శనివారం మేక పోలికలున్న గొర్రె పిల్లకు జన్మనిచ్చింది. కోనేటి సోమయ్య భార్య పూలమ్మ గొర్రెలు కాస్తుండగా నిండు కడుపుతో ఉన్న ఓ గొర్రె ఈనింది. తీరా చూస్తే మేక పిల్లలా ఉండడంతో ఆమె ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసింది. గొల్లపల్లి ప్రధాన రోడ్డు పక్కనే ఈ సంఘటన జరగడంతో జనం ఈ వింతను చూస్తున్నారు.

మేక పోలికలతో గొర్రెపిల్ల

అది మేక కాదు .. గొర్రెపిల్ల

ఈ రకం గొర్రెలను మడ్గల్ జాతి షీప్ అంటారు. గొర్రెల జాతిలో ఏ ఒక్కటి మడ్గల్ ఉన్నా అది క్రాస్ అవడం వల్ల ఇలాంటి గొర్రె పిల్లలు పుడతాయి. గొర్రెల మంద దూర ప్రాంతంలోని మరో గొర్రెల మంద వద్దకు పోయినా ఇలా జరుగుతుంది. రోమన్ నోస్ జాతి గొర్రెలు అంటారు. చెవులు కిందికి ఉంటాయి. ఇవన్నీ మేకలను పోలి ఉన్నా గొర్రెల జాతికిందికే వస్తాయి. గొర్రె మడ్గల్ జాతి గొర్రెతో క్రాస్ అయితే ఇలా జరుగుతుంది. కాగా ఇలా గొర్రెకు మేకను పుట్టించే పరిశోధనల్లో ట్రయల్స్ జరిగాయి. దీన్నే జీప్ అంటారు. ఒక వేళ గొర్రెకు మేక క్రాస్ అయినా, గొర్రె పిండం దశలోనే ఈడ్చుకుపోతుంది. ఒకవేళ పుట్టినా వెంటనే చనిపోతుంది.

– ప్రొఫెసర్ దాసరి శ్రీనివాస్, జనటిక్, హెడ్ ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్, పీవీ నర్సింహరావు వెటర్నరీ యూనివర్సిటీ